



ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

వరాలివ్వని మోడీ..!

- నిరాశపరచిన ప్రధాని పర్యటన - పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలులో ప్రధానమంత్రి మోడీ పర్యటన జిల్లా వాసులను నిరాశపరచింది. జిల్లాకు మోడీ ఎలాంటి వరాలూ ఇవ్వలేదు. గురువారం కర్నూలు నగర శివారులలోని నన్నూరు టోల్ ప్లాజా వద్దా రాగ మయూరి హిల్స్ సమీపంలో సూపర్ జిఎస్‌టి– సూపర్ సేవింగ్స్ సభ నిర్వహించారు. శ్రీశైలం పర్యటన ముగించుకొని నేరుగా ప్రధాని నరేంద్ర మోడీ, సిఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నన్నూరు వద్ద హెలీప్యాడ్‌కు చేరుకున్నారు. బహిరంగ సభకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఓపెన్ టాప్ వాహనంలో ముగ్గురూ ప్రజలకు అభివాదం చేస్తూ వేదికకు చేరుకున్నారు. బహిరంగ సభ వేదిక పైనుండే ప్రధాని మోడీ రాష్ట్రంలో చేపట్టిన రూ.13,429 కోట్ల కేంద్ర ప్రాజెక్టులను పైలాన్ ద్వారా ఆవిష్కరణ చేశారు. విద్యుత్, రైల్వే, జాతీయ రహదారులు, పారిశ్రామిక, రక్షణ రంగాలకు చెందిన రూ. 13,429 కోట్ల విలువైన అభివద్ధి పనులకు ప్రధాని శ్రీకారం చుట్టారు. వర్చువల్ విధానం ద్వారా వివిధ ప్రాజెక్టులను మోడీ ప్రారంభించారు. రాయలసీమ అభివద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించారు. ఓర్వకల్లు పారిశ్రామిక వాడ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. కర్నూలులో త్వరలోనే హైకోర్టు బెంచ్ ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించారు.

15 ఏళ్ల పాటు కూటమి సర్కార్
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

రాష్ట్రంలో కూటమి సర్కార్ 15 ఏళ్ల పాటు ఉండాలని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆత్మ నిర్భర్ భారత్ ద్వారా ప్రపంచ పటంలో దేశాన్ని మోడీ నిలబెడుతున్నారన్నారు. గూగుల్ లాంటి అతిపెద్ద ప్రాజెక్టులు దేశానికి ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చాయన్నారు. జిఎస్‌టి 2.0 సంస్కరణలతో పేదలు, సామాన్యులకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతోందన్నారు. జీవిత, ఆరోగ్య భీమా సహా నిత్యావసర వస్తువుల ధరలు తగ్గటం వల్ల ప్రజలు ఆదా చేసుకోగలుగుతారన్నారు.



జిఎస్‌టిపై ప్రచురించిన పుస్తకాన్ని మోడీకి అందజేస్తున్న మంత్రి లోకేష్

రాష్ట్రంలో డబల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ : మంత్రి నారా లోకేష్

రాష్ట్రంలో డబల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ నడుస్తుందని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. జిఎస్‌టి తగ్గింపుతో రూ.8వేల కోట్ల ఆదాయం కోల్పోతామని చెప్పినా పేదలకు మంచి జరుగుతుందని సీఎం చంద్రబాబు అన్నారన్నారు. పారిశ్రామిక ప్రాజెక్టులు, రైల్వే, జాతీయ రహదారుల ప్రాజెక్టులు ఏపీకి వచ్చాయన్నారు. భారత్ 4వ ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి కారణం ప్రధాని మోదీనే కారణమన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం : ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

2024 లో వేసిన ఓటు వేల కోట్ల సంక్షేమ, అభివృద్ధి పనులు కూటమి ప్రభుత్వం అందించిందని పేర్కొన్నారు. తల్లికి వందనం,ఉచిత బస్సు, ఉచిత గ్యాస్, వంటి ఎన్నో పథకాలు అందించామన్నారు. సూపర్ జిఎస్‌టి అమలు ద్వారా పేదలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు.

రాష్ట్రానికి సెమీ కండక్టర్ ప్రాజెక్టు
- కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ

రాష్ట్రానికి త్వరలోనే సెమీ కండక్టర్ ప్రాజెక్టు రాదని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. నాలుగు సార్లు మోడీ పర్యటనలో భాగంగా అనేక అబివృద్ధి కార్యక్రమాలకు చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. విశాఖకు వచ్చి రూ.2 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారన్నారు. అమరావతి రీస్టార్ట్ కార్యక్రమానికి వచ్చి రూ.58 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారన్నారు.

శ్రీశైల మల్లికార్జునుడిని దర్శించిన ప్రధాని, సిఎం

కర్నూలు విమానాశ్రయం నుంచి శ్రీశైల క్షేత్రానికి హెలికాప్టర్‌లో వెళ్లిన ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శ్రీశైల మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న శక్తిపీఠంలోని భ్రమరాంబ అమ్మవారిని దర్శించి.. వేదపండితుల ఆశీర్వచనాలను తీసుకున్నారు. శ్రీశైలంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రానికి వెళ్లిన ప్రధాని మోదీ సహా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెళ్లారు. స్ఫూర్తి కేంద్రంలోని దర్బార్ హాల్, ధ్యాన మందిరాన్ని ప్రధాని సందర్శించారు.

ప్రధాని మోడీకి సన్మానం

కర్నూలుకు విచ్చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ శాలువా, మొమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కూడా మోడీని సన్మానించారు. కేంద్ర మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు ప్రధాని ప్రసంగాన్ని తెలుగులోకి అనువదించారు. కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు ఎన్ఎండి ఫరూక్, సత్య కుమార్ యాదవ్, బీసీ జనార్ధన్ రెడ్డి, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్, కొలుసు పార్థసారథి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్ సీనియర్ ఐఎఎస్ అధికారి వీరపాండియన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి, ఐఎఎస్ అధికారి దినేష్ కుమార్, సమాచార శాఖ డైరెక్టర్ కే.ఎస్.విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రధానికి ఘన స్వాగతం, వీడ్కోలు

ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా కర్నూలు ఎయిర్పోర్ట్‌కు విచ్చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, గవర్నర్ అబ్దుల్ నజీర్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్, ప్రతినిధులు ఆత్మీయ స్వాగతం పలికారు. సాయంత్రం 4.50 గంటలకు మోడీ కర్నూలు ఎయిర్ పోర్ట్ నుండి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో పలువురు ప్రధానికి వీడ్కోలు చెప్పారు.

జిల్లాకు, రాష్ట్రానికి నిరాశ

ప్రజల ప్రధాన సమస్యలను నరేంద్రమోడీ ప్రస్తావించలేదు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాల గురించి. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల గురించి ప్రధానే కాదు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు కూడా ప్రస్తావించిలేదు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటుధరలు, ప్రధానంగా ఉల్లి, టమోట రైతుల గురించి ఎవ్వరూ ప్రస్తావించలేదు. కోట్లు ఖర్చు చేసి మోడీని పొగడటానికి, మోడీ సిఎంను, డిప్యూటి సిఎంను, లోకేష్‌ను పొగడానికేనా అని సభకు వచ్చిన ప్రజలు చర్చించుకున్నారు. మోడీ సభకు ఆర్‌టిసి బస్సులు కేటాయించడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సభా వేదిక వద్ద సరయిన సౌకర్యాలు, మరుగుదొడ్లు , తాగునీరు లేక ఇబ్బందులు పడ్డారు. ప్రధానంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పార్కింగు ప్రదేశం దూరంగా ఉండటంతో మహిళలు, కొందరు మృద్దులు బస్సుల వద్దనే నిలిచిపోయారు.



ప్రధాని మోడీ సభకు హాజరయిన ముఖ్యమంత్రి, గవర్నర్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు

ప్రధాని మోడీ సభలో విషాదం

- విద్యుదాఘాతంతో జనసేన కార్యకర్త మృతి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభలో గురువారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. రామగిరి సమీపంలో ఏర్పాటు చేసిన సూపర్ జిఎస్‌టి –సూపర్ సేవింగ్స్ సభలో పాల్గొనేందుకు వచ్చిన జనసేన కార్యకర్త యుగంధర్ విద్యుత్తు షాక్‌కు గురై మతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... జనసేన కార్యకర్త యుగంధర్ పొడవైన జెండాను సభా ప్రాంగణం, పార్కింగ్ స్థలం వద్దకు జెండాను తీసుకువచ్చాడు. ఆ జెండా విద్యుత్ తీగలకు తగిలి వెంటనే ప్రమాదానికి గురయ్యాడు. అక్కడికి పోలీసులు విద్యుత్ శాఖ అధికారులు చేరుకొని విద్యుత్తును నిలిపివేసి ఆసుపత్రికి తరలించారు. విద్యుత్ షాకుకు గురై అక్కడికక్కడే యుగంధర్ మృతి మతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. మరో ఇద్దరు కార్యకర్తలు రాఘవ, కపామతం గాయపడి కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

అర్జున్ కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలి : సిపిఎం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు జిల్లా నన్నూరు గ్రామం రాఘమయూరి వద్ద జరుగుతున్న ప్రధాన మంత్రి సభ వద్ద కరెంట్ షాక్‌తో మరణించిన అర్జున్ కుటుంబానికి రూ.50 లక్షలు, గాయపడిన రాఘవ, కృపామృతం కుటుంబాలకు రూ.10 లక్షలు నష్టపరిహారాన్ని ఇవ్వాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ప్రధానమంత్రి సభవద్ద మృతి చెందిన యువకుడి భౌతికకాయాన్ని కర్నూలు జనరల్ హాస్పిటల్ వద్ద సందర్శించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్.రాధాకృష్ణ, జి.రామకృష్ణ, ఎండి.ఆనంద్‌బాబు జిల్లా నాయకులు వై.నగేష్, డి రాఘవేంద్ర సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం క్యాజువాలిటీలో చికిత్స పొందుతున్న రాఘవ, కపామతం లను పరామర్శించి వారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు.



ఆస్పత్రిలో అర్జున్ మృతదేహాన్ని పరిశీలిస్తున్న నాయకులు



సుందరయ్య సర్కిల్‌లో సిపిఎం నాయకుల నిరసన

వామపక్ష, విద్యార్థి ప్రజా సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ కర్నూలులోని సుందరయ్య సర్కిల్‌లో సిపిఎం నాయకులు, త్రీటౌన్ వద్ద సిపిఐ నాయకులు నిరసన చేపట్టారు. అరెస్టు చేసిన నాయకులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాస్తారోకో చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. సుందరయ్య సర్కిల్ వద్ద ధర్నా చేసిన నాయకుల్లో సిపిఎం టి.రాముడు, సి.గురు శేఖర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్. రాధాకృష్ణ, డివైఎఫ్ఐ నగర నాయకులు హుస్సేన్‌బాషలను అరెస్ట్ చేసి ఫోర్త్ టౌన్‌లో ఉంచారు.

వార్త మెయిన్‌లో

సుగాలి ప్రీతిభాయ్ తల్లిదండ్రుల గృహ నిర్బంధం

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్




ప్రధాని నరేంద్ర మోడీ గురువారం కర్నూలు జిల్లాకు విచ్చేసిన సందర్భంగా సుగాలి ప్రీతిబాయ్ తల్లిదండ్రులను కర్నూలు పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు. బుధవారం ప్రీతిబాయి తల్లి పార్వతి తన కూతురు మృతికి కారకులైన వారిని శిక్షించి న్యాయం చేయాలని కోరుతూ ప్రధాని అపాయింట్మెంట్‌ను కోరిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రధాని కార్యక్రమానికి ఆటంకం ఏర్పడుతుందేమోనన్న ముందు జాగ్రత్తతో పోలీసులు గురువారం తెల్లవారుజామున వారి ఇంటి వద్దకు వెళ్లి వారిని హౌస్ అరెస్టు చేశారు. ప్రీతిభాయితల్లి పార్వతి మీడియాతో మాట్లాడుతూ తమ కూతురు చావుకు కారవులైన వారికి ఇప్పటికీ ఎటువంటి శిక్ష పడలేదన్నారు. కూటమి నాయకులను, అధికారులను తమకు న్యాయం చేయాలని ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేదన్నారు. కనీసం భారత ప్రధాని నరేంద్ర మోడీకైనా విన్నవించు కోవడానికి అవకాశం కల్పించాలని కోరగా తమపై గృహ నిర్బంధం ప్రయోగించడం దారుణమన్నారు. తమకు న్యాయం జరిగే వరకూ పోరాటాన్ని ఆపేది లేదని చెప్పారు.

కోట్లను ప్రత్యేకంగా పలకరించిన ప్రధాని



ప్రజాశక్తి- కోడుమూరు : భారత ప్రధాని నరేంద్ర మోడీ కర్నూలు పర్యటనలో భాగంగా ఓర్వకల్లు విమానాశ్రయానికి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు, జిల్లా ఎమ్మెల్యేలను వరుసగా పరిచయం చేశారు. డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డిని సిఎం ప్రధానికి పరిచయం చేస్తుండగానే 'పెద్ద మనిషి నాకు బాగా తెలుసు, కేంద్ర మంత్రిగా పని చేశారు కదా' అని చంద్రబాబుతో అన్నారు. కర్నూలు జిల్లా పర్యటనకు ప్రత్యేకంగా దృష్టి సారించి వచ్చినందుకు ప్రధాని నరేంద్ర మోడీకి కోట్ల కృతజ్ఞతలు తెలియజేశారు.



మోడీ బహిరంగ సభకు అరుణ కుమారి

ప్రజాశక్తి-పత్తికొండ

కర్నూలు జిల్లాలో రాగ మయూరి ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్ అనే బహిరంగ సభ కు ముఖ్యఅతిథిగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొన్నారు. మోడీ బహిరంగ సభలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు అరుణకుమారి పాల్గొన్నట్లు తెలిపారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సబిత, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, తిక్కారెడ్డి, డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతలను కలిసినట్లు తెలిపారు.

వ్యాపారులు సిండికేట్..

- దక్కని గిట్టుబాటు ధర - కిలో రూ.4లకు కొనుగోలు

ప్రజాశక్తి - పత్తికొండ


గత పది రోజులుగా వర్షాలు కురవకపోవడంతో టమోటా ధరలు పెరుగుతాయని ఆశించిన రైతులకు నిరాశే ఎదురవుతోంది. పత్తికొండ వ్యవసాయ మార్కెట్‌లో టమోటా వ్యాపారస్తులు నాకింత.. నీకింత అనే పద్ధతిలో సిండికేట్‌గా మారి టమోటా కొనుగోలు చేస్తున్నారు.

పత్తికొండ, తుగ్గలి, మద్దికెర, దేవనకొండ, ఆస్పరి మండలాల్లో రైతులు వేల ఎకరాలలో టమోటా పంటను సాగు చేశారు. గత వారం రోజులుగా టమోటా మార్కెట్‌కు ప్రతి రోజు 50 నుండి 60 టన్నుల సరుకు వస్తుంది. కొనుగోలు చేసిన టమోటా సరుకును హైదరాబాద్, మహారాష్ట్ర, వరంగల్, రంగారెడ్డి, ఛత్తీస్‌ఘడ్ నగరాలకు వ్యాపారస్తులు ఎగుమతి చేస్తున్నారు. వ్యాపారస్తులు టమోటా నాణ్యత పేరుతో రైతులను నట్టేట ముంచుతున్నారు. సాగుచేసిన పెట్టుబడి కూడా చేతికి రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టమోటా పంట కోత కోసి మార్కెట్‌కి తీసుకొస్తే వ్యాపారులు సిండికేట్ అయి శ్రమను దోచుకుంటున్నారని రైతులు గగ్గోలు పెడుతున్నారు. మార్కెట్‌లో కిలో రూ.4 కొంటున్నారు. అదే బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.20 పలుకుతుంది. వ్యాపారస్తులు తమ కళ్లేదుట మోసం చేస్తున్నా మార్కెట్ అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని కొందరు రైతులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు టమోటా గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



వ్యవసాయం వద్దు...

స్వామి నాయక్ (70) మద్దిమాను తండా, పత్తికొండ



1.5 ఎకరాలలో టమోటా పంటను సాగు చేశాను. కోత కోసి మార్కెట్‌కు 16 గంపలు తీసుకొని వస్తే కిలో నాలుగు రూపాయలతో కొనుగోలు చేశారు. రవాణా, కూలీల ఖర్చులు కూడా రావడం లేదు. మనసులో వ్యవసాయం వద్దు అనిపిస్తుంది.


టమోటా ధరలు తగ్గడం వాస్తవం...

మార్కెట్ యార్డ్ స్పెషల్ అధికారి పద్మావతి...

టమోటాలు చిన్న సైజు, మచ్చలవి తీసుకురావడం వల్ల ధరలు తగ్గుతున్నాయి. నాణ్యత టమోటాకు మంచి ధర లభిస్తుంది. వ్యాపారస్తుల సిండికేట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాం. ఏ రైతు నష్టపోకుండా గిట్టుబాటు ధర కల్పిస్తాం. కొత్త లైసెన్సులు మంజూరు చేస్తాం

శ్రమను దోచుకుంటున్నారు

యువ రైతు...శీను, పత్తికొండ



రెండోసారి కోతకోసి 30 గంపలు టమోటా మార్కెట్‌కు తెచ్చాను. కిలోరూ.7 కొనుగోలు చేశారు. నిన్న కిలో రూ.11 కొనుగోలు చేశారు. మార్కెట్‌లో వ్యాపారస్తులు సిండికేట్ అయి మా శ్రమను దోచుకుంటున్నారు.



మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలి

-మోడి సభలో వైసిపి విద్యార్థి విభాగం ప్లకార్డుల ప్రదర్శన

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్


ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సభలో వైసిపి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ ఆపాలని ప్లకార్డులు ప్రదర్శించారు. వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ చేయవద్దని, కల్తీ మద్యంను రాష్ట్రంలో అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోడీకి కనిపించేవిధంగా ప్లేకార్డులు ప్రదర్శించారు. పిఎం నరేంద్ర మోడీ ప్రసంగిస్తుండగా వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి కటారుకొండ సాయికుమార్, నంద్యాల వైసిపి నాయకుడు సన్నల సాయి రామ్ రెడ్డి, గిరీష్, భాస్కర్ నాయుడు, నరసింహ రెడ్డి తదితర విద్యార్థి నాయకులు "మోడీజీ మెడికల్ కాలేజ్ ల ప్రైవేటికరణ ఆపండి ,ఆర్‌డిని కాపాడండి', కల్తీ మధ్యాన్ని అరికట్టండి' అని పెద్ద అక్షరాలతో కనిపించే విధంగా ప్రదర్శించారు.

ప్రయాణికులు ఆర్‌టిసిబస్టాండు లేక వెలవెల

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్ : దేశ ప్రధాని నరేంద్ర మోడీ కర్నూలు పర్యటన సందర్భంగా మోడీ సభకు జిల్లా నలుమూలల నుండి ప్రజలను ఆర్‌టిసి బస్సుల్లో తరలించడం వలన కర్నూలు బస్టాండులో బస్సులు, ప్రయాణికులు లేక విలవేల పోయింది. కర్నూలు బస్టాండ్ లో మోడీ సభకు ప్రజలను తరలించేందుకు 30 ఆర్‌టిసి బస్సులను ఉంచారు. ఎవరు వచ్చినా మోడీ సభకు వెళ్లాలంటే పాసులు ఇచ్చి మరీ బస్సుల్లో తరలించారు. ప్రజలు ఎవరు ఎక్కకపోవడంతో ప్రయాణికు లు మోడీ సభకు పోతావా అని అడిగి పాసులు వచ్చి మరీ బస్సు ఎక్కించి పంపించారు. సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు రిజర్వేషన్ చేయించుకున్న వారు మాత్రమే బస్టాండులో కూర్చున్నారు. కర్నూల్ నగరంలో మోడీ సభకు వెళ్లేందుకు సిద్ధమైన పొదుపు మహిళలు డబ్బులు, భోజనాలు ఇస్తేనే బస్సులెక్కుతామని చెప్పిన సంఘటనలు ఫోన్ల ద్వారా మున్సిపల్ అధికారులకు చెప్పారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు కూడా బంగారు పేట సమీపంలో భోజనాలు రాక బస్సుల్లో జనాలు కూర్చున్నారు. భోజనాలు ఇచ్చిన తర్వాత బస్సులు కదిలాయి. కర్నూలు నగరంలో ఆటోలో ప్రయాణికులు ఎక్కేందుకు వెళ్లగా లింక్ రూ.20 రూపాయలు 30 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బస్సులు లేని కారణంగా పల్లెలకు వెళ్లే ప్రయాణికులకు వద్ద ఆటో డ్రైవర్లు చార్జీకి రెండింతలు డబ్బులు వసూలు చేశారు.

విద్యార్థి అదృశ్యం

- బంధువుల వద్దకు వెళ్లినట్లు ఫోన్




ప్రజాశక్తి- సి బెళగల్ : సి.బెళగల్ ఎస్‌సి హాస్టల్‌నుంచి 9వ తరగతి విద్యార్థి వరుణ్ మంగళవారం నుండి అదృశ్యమై నట్లు ఆలస్యంగా తెలిసింది. వార్డెన్ భాస్కర్ తల్లిదండ్రులను, తోటి విద్యార్థులను విచారించగా ఆచూకీ తెలియ లేదు. గురువారం పోలీసులను ఆశ్ర యించ డానికి సిద్ధం అయ్యారు. హైదరాబాద్‌లో ఉన్న చిన్నాన్న కాలేజు దగ్గర ఉన్నట్లు వార్డెన్‌కు ఫోన్ ద్వారా తెలిపారు.

అక్రమ అరెస్టులకు సిపిఎం ఖండన

-రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

అక్రమంగా అరెస్టు చేసిన సిపిఎం, సిపిఐ నాయకులను విడుదల చేయాలని , ఇలాంటి అరెస్టు, గృహనిర్బంధాలను తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ కర్నూలు పర్యటన సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల, సిపిఎం కర్నూలు నగర కార్యదర్శి రాజశేఖర్, జిల్లా నాయకులు విజయ్, షరీఫ్, అబ్దుల్ దేశాయ్, మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర నాయకులు ఎన్.అలివేలు, శ్యామల, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు వెంకటేష్ తదితరులను అక్రమంగా గృహ నిర్బంధం చేయటం, కొంతమందిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడాన్ని సిపిఎం పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేసే లాగా, ప్రజలు, ప్రజాసంఘాల నాయకుల స్వేచ్ఛను హరించేలాగా పోలీసుల వైఖరి ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలియజేసేందుకు భారత పౌరులకు రాజ్యాంగమే హక్కు కల్పించిందని, రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉల్లంఘిస్తూ కర్నూలు పోలీసులు అత్యుత్సాహాన్ని ప్రదర్శించారన్నారు. పోలీసుల అప్రజాస్వామిక వైఖరి విడనాడాలన్నారు. అరెస్టు చేసిన సిపిఎం, సిపిఐ, ఐద్వా, డివైఫ్ఐ నాయకులను తక్షణమే విడుదల చేయాలని, గృహ నిర్బంధం చేసిన సిపిఎం నాయకుల దగ్గర నుండి పోలీసులు వెనక్కి వెళ్లాలని సిపిఎం రాష్ట్ర కమిటీ తరపున డిమాండ్ చేశారు.



విద్యార్థినులతో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి సవిత

జ్యోతిబాపూలే పాఠశాలను మంత్రి ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి వెల్దుర్తి

వెల్దుర్తిలోని జ్యోతిబాపూలే పాఠశాలను బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆమె పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులు సొంత భవనం, ఆట స్థలం లేదని మంత్రికి తెలిపారు. అనంతరం వంటగది, స్టోర్ రూమ్‌ను తనిఖీ చేసి వాటి నాణ్యతను పరిశీలించారు. అందులో కోడిగుడ్డు పరిమాణం తక్కువగా ఉండడంతో స్టాకు రిటన్ చేయాలన్నారు. సరుకులు నాణ్యత లేకపోవడంతో స్టోర్ ఇన్చార్జి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టోర్ రూమ్‌లో ఉన్న సరుకులను ల్యాబ్ పరీక్షల నిమిత్తం శాంపిల్స్‌ను సేకరించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, సదుపాయాలు కల్పించాలని లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్, టిడిపి సీనియర్ నాయకులు సుబ్బరాయుడు పాల్గొన్నారు.


ఆలయ ప్రాంగణంలో ఉన్న నాయకులు

రాఘవేంద్రుని సన్నిధిలో ప్రముఖులు

- మంత్రి గొట్టిపాటితో పాటు ఎమ్మెల్యేల పూజలు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామిని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో పాటు ఏడుగురు ఎమ్మెల్యేలు దర్శించుకొన్నారు. గురువారం స్వామి వారి దర్శనార్థమై మంత్రాలయం వచ్చిన వారికి టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి, మంచాల సొసైటీ ఛైర్మన్ ఎస్.రామకృష్ణారెడ్డి, యువ నాయకులు ఎన్.రాకేష్ రెడ్డి స్వాగతం పలికారు. హోటల్ అభోడేలో బస చేసిన వారు స్వామివారి దర్శనార్థమై ఆలయం చేరుకున్నారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని మంగళ హారతులను స్వీకరించారు. అనంతరం శ్రీమఠం నుంచి శేష వస్త్రం, ఫల మంత్రాక్షతలు అందుకున్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, కందుకూరి ఎమ్మెల్యే నాగేశ్వరరావు, అయోధ్య రెసిడెన్సీ యజమాని పెద్ద చెంచయ్య, హోటల్ న్యూ శ్రీనివాస భవన్ యజమాని మనోజ్ ఉన్నారు.

నాయకుల అరెస్టు అక్రమం

- వెంటనే విడుదల చేయాలి - సిపిఎం, సిపిఐ నాయకుల డిమాండ్

ప్రజాశక్తి - దేవనకొండ

ప్రధాని నరేంద్ర మోడీ కర్నూలు పర్యటన సందర్భంగా సిపిఎం, సిపిఐ, ప్రజాసంఘాల నాయకులను అరెస్టు చేయడం అక్రమమని సిపిఎం జిల్లా నాయకులు బి.వీరశేఖర్, సిపిఐ మండల కార్యదర్శి ఎమ్.నరసరావు విమర్శించారు. గురువారం వారు మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేసే లాగా, ప్రజలు, ప్రజాసంఘాల నాయకుల స్వేచ్ఛను హరించేలాగా పోలీసుల వైఖరి ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలియజేసేందుకు భారత పౌరులకు రాజ్యాంగమే హక్కు కల్పించిందని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉల్లంఘిస్తూ కర్నూలు పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారన్నారు. పోలీసుల అప్రజాస్వామిక వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. అరెస్టు చేసిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని, గృహ నిర్బంధం దగ్గర నుంచి పోలీసులు వెనక్కి వెళ్లాలని డిమాండ్ చేశారు.


మాట్లాడుతున్న వామపక్ష నాయకులు

మట్టి మిద్దె కూలి వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి - చిప్పగిరి

నేమకల్లు గ్రామంలో ఎపిజిబి బ్యాంకు దగ్గర పురాతన పాత మిద్దె కూలి వృద్ధురాలు మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్, పంచాయతీ కార్యదర్శి బాలన్న, హెడ్ కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం వివరాల మేరకు... శాంతమ్మ (85) రోజు మాదిరిగానే తమ పాత మట్టిమిద్దెలో నిద్రపోయారు. గతవారంలో కురిసిన అధిక వర్షాలకు మట్టి మిద్దె పూర్తిగా చలవ ఎక్కినందువల్ల రాత్రి మిద్దె కూలి వృద్ధురాలు శాంతమ్మపై పడడంతో అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న అధికారులు, టిడిపి మండల కన్వీనర్ లాయర్ షేక్షావలీ, గ్రామ పెద్దలు కూలిన మట్టిమిద్దెను పరిశీలించారు. ప్రభుత్వం తరపున మృతురాలి కుటుంబాన్ని ఆదుకుంటామని అధికారులు, టిడిపి కన్వీనర్ లాయర్ షేక్షావలీ భరోసా ఇచ్చారు.


కూలిన మట్టి మిద్దెను పరిశీలిస్తున్న అధికారులు

మొరాయించిన బస్సు...

- బస్సును తోసిన మహిళలు..!

ప్రజాశక్తి - దేవనకొండ

జిఎస్‌టి తగ్గింపుపై గురువారం కర్నూలులో ప్రధాని సభకు దేవనకొండ క్రాస్ రోడ్డు నుంచి బయల్దేరిన ఆర్‌టిసి బస్సు సాంకేతిక లోపంతో మొరాయించింది. అందులో ప్రయాణిస్తున్న మహిళలే బస్సును తోసే పరిస్థితి నెలకొంది. మొరాయించిన బస్సుతో కొద్దిసేపు ఇబ్బందులు పడ్డారు.



విషాదం మిగిల్చిన విహారం

- గాజులదిన్నె ప్రాజెక్టు గేట్ల ముందు ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థుల గల్లంతు
- ఒకరి మృతదేహం వెలికితీత

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్ల మండలం గాజులదిన్నె ప్రాజెక్టు వద్ద ఇంజినీరింగ్ విద్యార్థుల విహారంలో విషాదం చోటుచేసుకుంది. ప్రాజెక్టు మూడో గేటు ముందు ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడిన ఇద్దరు విద్యార్థులు దిగువకు విడుదల అవుతున్న నీటిలో గల్లంతయ్యారు. ఇందులో ఒకరి మృతదేహాన్ని వెలికితీయగా ఇంకొకరి జాడ దొరకలేదు.

గాజులదిన్నె ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు ప్రాజెక్టు గేటును ఎత్తి సుమారు 300 క్యూసెక్కుల నీటిని కిందికి వదిలారు. ఆ నీటి విడుదలను చూసి సరదాగా గడిపేందుకు ఎర్రకోట సెయింట్ జాన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న 8 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు గురువారం విహారానికి వచ్చారు. మధ్యాహ్న సమయంలో ప్రాజెక్టు మూడో గేటు సమీపంలో సరదాగా గడుపుతుండగా ముగ్గురు విద్యార్థులు ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడ్డారు. వారిలో ఒకరు బయటపడగా ఇంజనీరింగ్ ఎఐ విభాగంలో మూడో సంవత్సరం చదువుతున్న ఎమ్మిగనూరుకు చెందిన చెన్నారెడ్డి, ఉదయకుమార్‌లు ప్రాజెక్టు 4వ గేటు ద్వారా దిగువకు విడుదలవుతున్న నీటిలో గల్లంతయ్యారు. గమనించిన ప్రాజెక్టు సిబ్బంది వెంటనే గేటును మూసి నీటి విడుదలను నిలిపి వేసింది. సమీపంలో ఉన్న మత్స్యకారుల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. పది మంది మత్స్యకారులు సుమారు రెండు గంటల పాటు గాలింపు చేపట్టగా ఒక విద్యార్థి చెన్నారెడ్డి మృతదేహం లభ్యమైంది. మరో విద్యార్థి ఉదయ్ కుమార్ కోసం గాలింపు చర్యలు చేపట్టినప్పటికి ఫలితం లేకుండా పోయింది. శుక్రవారం ఉదయాన్నే మళ్లీ గాలింపు చర్యలు చేపడతామని తహశీల్దార్ రాజేశ్వరి, పోలీసులు తెలిపారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బందికి సమాచారం ఇచ్చామని, వారు ఉదయాన్నే గాలింపు చేపడతారని చెప్పారు.


మృతి చెందిన చెన్నారెడ్డి (ఫైల్)


ఉదయ్ కుమార్ (ఫైల్)

కన్నీరుమున్నీరైన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు

మృతి చెందిన విద్యార్థుల్లో చెన్నారెడ్డి ఎమ్మిగనూరుకు చెందిన మోహన్ రెడ్డి, శకుంతలమ్మల కుమారుడు. వారికి చెన్నారెడ్డితో పాటు మరో ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందడంతో ఆ తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. వారు రోధిస్తున్న తీరును నివారించడం ఎవరి తరమూ కాలేదు. అలాగే ఎమ్మిగనూరుకు చెందిన గోవిందరావు, రాధాబాయి దంపతులకు ఇద్దరు కుమారులు. వారిలో చిన్న కుమారుడు ఉదయ్ కుమార్. అంది వచ్చిన కుమారుడు ప్రయోజకుడు అవుతాడు అనుకుంటే విహారానికి వచ్చి గల్లంతు కావడం పట్ల ఆ తల్లిదండ్రులు గుండెలవిసేలా కన్నీరు మున్నీరుగా విలపించారు.


విద్యార్థి మృతదేహాన్ని వెలికి తీస్తున్న విద్యార్థులు

ముళ్లపొదల్లో 'ఆరోగ్యం'

- నేమకల్లులో నిరుపయోగంగా ఆరోగ్య ఉప కేంద్రం - అధికారుల నిర్లక్ష్యం
- మరమ్మతులు చేయించలేక అద్దె భవనంలోనే చికిత్సలు
- ఏళ్లు గడుస్తున్నా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లని ప్రజా ప్రతినిధులు, అధికారులు
- మరమ్మతులు చేపట్టి అందుబాటులోకి తేవాలి : నేమకల్లు గ్రామస్తుల డిమాండ్


అద్దె భవనం

ప్రజాశక్తి - చిప్పగిరి

ఆరోగ్య ఉప కేంద్రం ముళ్లపొదలకే పరిమితమైంది. మరమ్మతలు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాల్సిన అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. అద్దె భవనంలోనే ఆరోగ్య సిబ్బంది చికిత్సలు చేస్తున్నారు. ఏళ్లు గడుస్తున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం లేదు. మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్తులు, మహిళలు డిమాండ్ చేస్తున్నారు...

కిందిస్థాయిలో మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు వైద్యం అందించాలనే ఆకాంక్షతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.కోట్లు వెచ్చించి వైద్య భవనాలను నిర్మించి వైద్యులను, ఎఎన్ఎంలను విధులకు పంపుతున్నాయి. వాస్తవానికి ప్రభుత్వాలు అనుకున్నంత మేర కిందిస్థాయిలో వైద్యం అందించడం లేదని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు, మహిళలు విమర్శిస్తున్నారు. మండలంలోని పెద్ద గ్రామమైన నేమకల్లులో ఆరోగ్య ఉప కేంద్రం ఉన్నా కొన్నేళ్లుగా ముళ్ల పొదల్లో నిరుపయోగంగా ఉంది. వైద్య సిబ్బంది దానిని పక్కన పెట్టి గ్రామంలో అద్దె భవనంలోనే వైద్య సేవలు అందిస్తున్నారు. నేమకల్లు గ్రామ మజరా గ్రామమైన సంగాల, చుట్టుపక్కల గ్రామాలు తిమ్మాపురం, నగరడోనా, బెల్డోన ఒక కిలోమీటరు, రెండు కిలోమీటర్ల దగ్గరలోనే ఉన్నాయి. దాదాపు 15 వేల జనాభా ఉన్నప్పటికీ ఆరోగ్య ఉప కేంద్రం నిరుపయోగంగా ఉంది. దానికి మరమ్మతులు చేపట్టేందుకు ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది ఉన్నతాధికారులు, ప్రభుత్వానికి ఎందుకు సమాచారం ఇవ్వడం లేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఆరోగ్య ఉప కేంద్రం అన్ని వసతులతో ఉంటే ఈ చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న గర్భిణుల, బాలింతలు, వృద్ధులు వైద్యం చేయించుకోవడానికి సులభతరం అవుతుంది. ఆరోగ్యపరంగా చిన్న సమస్య వచ్చినా చిప్పగిరికి లేదా గుంతకల్లుకు పోవాల్సి పరిస్థితి ఉందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దగ్గరలోనే ఆరోగ్య ఉప కేంద్రం ఉంటే అన్ని రకాలుగా మహిళలకు మంచి చేసిన వారవుతారని పేర్కొంటున్నారు. ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు స్పందించి జిల్లా ఉన్నతాధికారులకు, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్నారు. నిధులు మంజూరు చేయించుకుని ఆరోగ్య ఉప కేంద్రాన్ని పునర్నిర్మాణం చేయించి చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు వైద్యం అందుబాటులోకి తేవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.


ముళ్ల పొదల్లో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రం

అందుబాటులోకి వస్తే మహిళలు సంతోషపడతారు

- రాధమ్మ, నేమకల్లు గ్రామం

నిరుపయోగంగా ఉన్న ఆరోగ్య ఉప కేంద్రానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి మరమ్మతులు చేయించి అందుబాటులోకి తేవాలి. వైద్య సిబ్బందిని నియమించి సేవలందిస్తే గర్భిణులు, బాలింతలు, వృద్ధులు సంతోష పడతారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి వెంటనే ఆరోగ్య ఉప కేంద్రాన్ని అందుబాటులోకి తేవాలి.

మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాం

- పంచాయతీ కార్యదర్శి బాలన్న



నేమకల్లు గ్రామంలో నిరుపయోగంగా ఉన్న ఆరోగ్య ఉపకేంద్రానికి మరమ్మతులు చేసేందుకు ప్రతిపాదనలు పంపించాం. మండలం ఆస్పిరేషనల్ బ్లాక్ కింద కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసుకోవడం వల్ల ప్రాధాన్యత ఉన్న పనులను పరిష్కరించుకోవడానికి నిధులు త్వరలో మంజూరవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆరోగ్య ఉపకేంద్రానికి మరమ్మతులు చేసేందుకు నిధులను మంజూరు చేయాలని అధికారులకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరయిన వెంటనే ఆరోగ్య ఉప కేంద్రానికి మరమ్మతులు చేయించి అందుబాటులోకి తెస్తాం.

ఉరుకుంద ఈరన్న స్వామి భక్తులు

ఆన్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- డిప్యూటీ కమిషనర్ వాణి

ప్రజాశక్తి - కౌతాళం

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాల్లో ఒకటైన శ్రీలక్ష్మీ నరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి భక్తులు ఆన్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ కమిషనర్ వాణి కోరారు. గురువారం ఆమె మాట్లాడారు. దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా దర్శనార్థం అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు సులభతర దర్శనం కల్పించేందుకు ఈనెల 17 నుంచి శ్రీకారం చుట్టామన్నారు. ఆన్‌లైన్ ద్వారా రూముల బుకింగ్, ఆన్‌లైన్ అండ్ వాట్సప్ ద్వారా సేవలు, దర్శనం టికెట్లు బుకింగ్ చేసుకోవడానికి భక్తులు https://www.aptemples.org వెబ్ సైట్‌ను సందర్శించి టిక్కెట్ బుక్ చేసుకోవచ్చని తెలిపారు. టికెట్ ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న భక్తుల ఆధార్ కార్డ్, ఇతర వివరాలు కౌంటర్‌లో పరిశీలించిన తర్వాతే భక్తులను అనుమతిస్తామని వివరించారు.



ప్రచురణార్థం

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయడం ఏమనగా **జోకురప్పగారి రామాంజినేయులు తండ్రి పేరు జే.జయరాముడు, వయస్సు 31 సంవత్సరాలు, ఇంటి నంబరు 9-50, మసీదుపురం గ్రామము, యెమ్మిగనూర్ మండలం, కర్నూలు జిల్లా,** వారు షెడ్యూలు ఆస్తి రిజిస్టర్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజు నంబరు 5283/2023, తేది:05/05/2023, ద్వారా పొందినారు. సదరు **జోకురప్పగారి రామాంజినేయులు తండ్రి పేరు జే.జయరాముడు,** దీనికి లింకు దస్తావేజు నంబరు 1930/1992, తేదీ:-30/06/1992 ధస్తావేజు అదృశ్యమయినది. దస్తావేజు అదృశ్యముకు సంబందించి ఆదోని 1వ పట్టణ పోలీసు స్టేషన్ అదికారి వారు అదృశ్యముకు దృవీకరించిన దృవపత్రము సమర్పించు నారు దాని నంబరు MDL012500579247, పైన తెలిపిన లింకు ధస్తావేజుకు సంబందించిన సర్వాధి కారములు నా క్లయింటుకి కలవు. ఈ ఆస్తి పై ఎవరికైనా ఎలాంటి హక్కు కానీ అదికారము కానీ ఆక్షేపణలు ఉన్న ఎడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపల పైన చిరునామా తెలిపిన న్యాయవాదిని కలసి మీ యొక్క హక్కులు కానీ ఆక్షేపణలు కానీ నిరూపించుకోవలెను. లేనిచో ఈ ఆస్తిపై ఎలాంటి హక్కు అదికారములు లేవని బావించబడును.

షెడ్యూలు

కర్నూలు.రి జిల్లా, ఆదోని సబ్ రెజిస్ట్రేషన్ జిల్లా మండగిరి గ్రామ పంచాయితీ చేరిన మండగిరి గ్రామము లో 16.30 ఏకరములలో గల భూమిలోని వేయబడిన L.P.No.19/92, లే అవుటు కాబడిన సిందూర్ నగర్ లోని ప్లాట్ నెం.142 పైకి, తూర్పుదిశన అర్థభాగంకు, చెక్కుబంది,

సర్వే నం : 489బి, 489సి, 490సి, 513/1, మరియు 514

విస్తీర్ణం : 133.33 చ.గజములు

చెక్కుబంది :

1. తూర్పు : ప్లాట్ నంబరు 143
2. పడమర : ఇందు పైకి మిగిలిన అర్థభాగం ప్లాట్
3. ఉత్తరం : ప్లాటు నంబరు 137
4. దక్షణం : రోడ్డు

A.RAJESH KUMAR,
M.A., M.Ed., LLB.
ADVOCATE Adoni,
Cell : 7989742323

మహారాజ శ్రీ కర్నూలు 4వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఐ.ఎ.నెం. 268/2024 in ఐ.ఎ.నెం. 25/2021
in ఓ.యస్.నెం. 65/2021

ఈ.సురేష్ కుమార్. ...వాది/అర్జీదారు

- వర్సెస్ -

యం.రామాంజనేయులు పోతివారసులు,
యం.రంగమ్మ భర్త యం.రామాంజనేయులు,
ప్రస్తుత నివాసం. బి.సి-4, బి.క్యాంపు, కర్నూలు.
...ప్రతివాది/రెస్పాండెంటు

రెస్పాండెంటుకు (ప్రతివాది) ఆర్డర్ 38 రూల్ 5 సి.పి.సి. ప్రకారం నోటీసులు

పై నంబరు దావాలో వాది, ప్రతివాది నుండి 10-4-2018 వ తేదిన ప్రతివాది భర్త అయిన యం.రామాంజనేయులు వాదిపేర వ్రాయించి ఇచ్చిన ప్రామిసరీ నోటు మొత్తము వడ్డీ వగైరాలు రాబట్టు కొనుటకు దావా దాఖలు చేస్తూ, సదరు దావాకు పూచిగా సదరు రామాంజనేయులు తాలుక షద్యూలులో కనపరచిన ఆఫీసు నుండి ఎర్న్‌డ్‌లీవ్ హెూల్‌జప్తికోరి అర్జీదాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది /రెస్పాండెంటు అయిన నీకు ఆక్షేపణ ఉన్న 16-12-2025 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరుకాని మీ తరపున అద్వకేటు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొనవలయును. లేని యెడల సదరు అర్జీ నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

Schedule:
The EL Salary amount and service benefits of deceased who worked as Technical Officer/Employee in R&B Division, Kurnool with I.D. No. 0905901, which is lying in the hands of the Salary Distributing Officer.
Petition Schedule Person :
The Salary Distributing Officer/Executive in Engineer Roads & Buildings Division, Near Rajvihar, Kurnool City

కోర్టు వారి ఉత్తర్వు మేరకు

వాయిదా : 16-12-2025

యం.వెంకటేశ్వర్లు,
వాది/అర్జీదారు పరం అద్వకేటు, కర్నూలు.


బాబుతోనే రాష్ట్రాభివృద్ధి

- టిడిపి ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని

ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం మరింత ప్రగతి పథంలో నడుస్తుందని, ఆయనకు అండగా ఉందామని మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు తెలిపారు. గురువారం కర్నూలులో జరిగే ప్రధాని మోడీ సభకు బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆదోని నియోజకవర్గం నుంచి సుమారు 10 వేల మంది తరలింపునకు ఏర్పాట్లు చేశామన్నారు. ప్రభుత్వ బస్సులు, ప్రయివేట్ వెహికల్స్‌లో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం ప్రజా మన్ననలు పొందుతోందని చెప్పారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేంద్ర సహకారం అవసరమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చరిష్మాతో మరిన్ని నిధులు తెచ్చి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తారని తెలిపారు. నాయకులు ఉమాపతి నాయుడు, భూపాల్ చౌదరి, మారుతి నాయుడు, శ్రీకాంత్ రెడ్డి, బసాపురం రామస్వామి, రంగస్వామి నాయుడు, ఆరెకల్ రామకృష్ణ, ఉమ్మి సలీం, పట్టణ అధ్యక్షులు తిమ్మప్ప, మండల అధ్యక్షులు శివప్ప, లక్ష్మీనారాయణ ఉన్నారు. అలాగే ఆదోని నుంచి ప్రధాని మోడీ పర్యటనకు తెలుగు తమ్ముళ్లు బయల్దేరి వెళ్లారు. నియోజకవర్గం నుంచి సీనియర్ నాయకులు, వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మదిరే సూరం భాస్కర్ రెడ్డి నాయకత్వంలో ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రధాని మోడీ పర్యటన వల్ల జిల్లాకు మేలు జరుగుతుందని ఆకాంక్షించారు. ఎన్నికల్లో ఆదోని ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. నాయకులు సౌదీ రావుఫ్, మాజీ కౌన్సిలర్ రామచంద్ర, గోనేహాల్ గోపాల్ రెడ్డి, బుద్ధారెడ్డి, జి.హోసల్లి రఘునాథ్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, నానాపురం కారుమంచప్ప, ఎన్‌బికె ఫ్యాన్స్ సీనియర్ నాయకులు నాగరాజ్, మద్దికెర రామకృష్ణ, బిటి.శీనా, వాల్మీకి రాముడు, బోయగేరి నారాయణ, వాల్మీకి మల్లేశప్ప, హుస్సేన్, ఎస్వీ.శ్రీనివాసులు, నానాపురం షాషావలీ ఉన్నారు.



ఆదోనిలో మాట్లాడుతున్న మీనాక్షి నాయుడు


సూరం భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో

44 బస్సుల్లో తరలిన తెలుగు తమ్ముళ్లు

ప్రజాశక్తి - కౌతాళం

కర్నూలులో నిర్వహించిన సూపర్ జిఎస్‌టి-సూపర్ సేవింగ్స్ ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు కౌతాళం మండలం నుంచి 44 బస్సుల్లో కూటమి నాయకులు తరలి వెళ్లారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచీ టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజలను తీసుకొని ఆర్‌టిసి బస్సుల్లో బయల్దేరారు. టిడిపి సీనియర్ నాయకులు ఉల్లిగయ్య, తుంగభద్ర బోర్డు ఛైర్మన్ టిప్పు సుల్తాన్, సహకార సంఘం అధ్యక్షులు వెంకటపతి రాజు, పట్టణ అధ్యక్షులు రాజానందు, టిడిపి నాయకులు చౌదరి బసవరాజు, సీనియర్ నాయకులు అడివప్ప గౌడ్ వెళ్లారు.


కౌతాళం నుంచి వెళ్తున్న నాయకులు

ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి

- ఎంహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి మాస్టర్ ప్లాన్ ఎప్పుడు అమలు చేస్తారని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ ప్రశ్నించారు. గురువారం ఆయన మాట్లాడారు. మాస్టర్ ప్లాన్ 40 ఏళ్ల నుంచి ఎందుకు అమలు కాలేదని, ఇప్పటికి ఎన్ని మాస్టర్ ప్లాన్లు వచ్చాయని ప్రశ్నించారు. ప్రస్తుతం మాస్టర్ ప్లాన్ అమలు చేసే ఉద్దేశం ఉందా, లేదా అని నిలదీశారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి మున్సిపాలిటీ ఏ విధమైన చర్యలు తీసుకుంటుందని ప్రశ్నించారు. ఆదోనిలో వంకల వెడల్పు ఎంత, వంకల పక్క ఎన్ని పట్టాలు ఇచ్చారని సమాచార హక్కు చట్టం ద్వారా ప్రశ్నించినట్లు తెలిపారు. వంకల కబ్జాలు తొలగించడానికి మున్సిపాలిటీ ఎలాంటి చర్యలు తీసుకుంటుందని, ఆదోని పట్టణ ప్రజలకు ఈ సంవత్సరం తాగునీరు అందించటానికి ఎలాంటి ప్రణాళిక ఉందని ప్రశ్నించారు. ఈ వేసవికి బసాపురం ఎస్ఎస్ ట్యాంకులో నీరు నింపడానికి సాధ్యమవుతుందా అనే విషయాలను ఆదోని మున్సిపల్ అధికారులను ప్రశ్నించినట్లు తెలిపారు. వీటి ద్వారా వచ్చే సమాచారంతో ఆదోనిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి, వంకల కబ్జాల తొలగింపునకు, పట్టణ ప్రజలకు తాగునీటి కొరత లేకుండా కృషి చేస్తామని చెప్పారు. నాయకులు నరేంద్ర యాదవ్, నాగరాజు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నూర్ అహ్మద్

నంచర్లలో ధ్వజ స్తంభ ప్రతిష్టాపన

ప్రజాశక్తి - చిప్పగిరి

నంచర్ల గ్రామంలోని మార్కండేయ స్వామి దేవాలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు, ప్రజలు, వేద పండితుల ఆధ్వర్యంలో గురువారం వైభవంగా నిర్వహించారు. నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన నేపథ్యంలో నూతన నాగప్పల విగ్రహాల ప్రాణ ప్రతిష్టాపన, ప్రత్యేక హోమాలు, అభిషేకాలు, పాలాభిషేకాలు, ప్రత్యేక పూజలను వేద పండితులు నిర్వహించారు. ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున ప్రతిష్టాపనకు హాజరయ్యారు. మహిళలు వడిబియ్యాలు పోయించుకొని దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ధ్వజస్తంభం, నంది విగ్రహాల ఏర్పాటుకు గ్రామానికి చెందిన దాత కీర్తిశేషులు బుక్క పెండ్ల ఆంజనేయులు జ్ఞాపకార్థం ఆయన భార్య బుక్క పెండ్ల అచ్చమ్మ ఆర్థిక సహాయం అందించగా పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులకు, ప్రజలకు గోపాల్ రెడ్డి అన్నదానం ఏర్పాటు చేశారు.


నూతన ధ్వజస్తంభం ఏర్పాటు

బాధిత కుటుంబాలకు రూ.కోటి ఇవ్వాలి

- డివైఎఫ్ఐ నాయకులు వీరేష్

ప్రజాశక్తి - ఆదోని

మోడీ సభకు వెళ్తూ ప్రమాదంలో మృతి చెందిన అర్జున్ కుటుంబానికి రూ.కోటి, గాయాలైన వారికి రూ.10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డివైఎఫ్ఐ నాయకులు వీరేష్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడారు. సూపర్ జిఎస్‌టి పేరుతో కర్నూలు సమీపంలో నన్నూరు దగ్గర నిర్వహించిన మోడీ సభకు భారీ జెండాలతో వెళ్లిన అర్జున్, కృపామృతం, రాఘవలు జెండాలు విద్యుత్ తీగలకు తగలడంతో అర్జున్ మృతి చెందారని తెలిపారు. అర్జున్ కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు. సభకు వెళ్లి ప్రాణాలు కోల్పోయిన అర్జున్‌కు కనీసం నివాళి కూడా అర్పించకుండానే భారీ ప్రసంగాలు చేసిన ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌కు కనీసం మానవత్వం ఉందా అని ప్రశ్నించారు. మునగలపాడు గ్రామానికి చెందిన పేద కుటుంబానికి చెందిన అర్జున్ వారి తల్లిదండ్రులకు ఒకే ఒక కుమారుడని, అర్జున్ మృతితో వారు శోకసంద్రంలో మునిగిపోయారని తెలిపారు. ఆ కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ప్రమాదానికి కారణమైన సభ నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోని కూటమి నాయకులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గాయపడిన కృపామృతం, రాఘవకు వైద్య సహాయాన్ని అందించి రూ.10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.



ఘనంగా శ్రీసుమతీంద్ర తీర్థుల 300వ ఆరాధన

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీరాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు శ్రీసుబుధేంద్రతీర్థుల ఆధ్వర్యంలో శ్రీసుమతీంద్ర తీర్థుల 300వ ఆరాధనను ఘనంగా నిర్వహించారు. గురువారం తమిళనాడు రాష్ట్రం శ్రీరంగం సమీపంలోని తిరుచ్చిలో ఉన్న బ్రాంచి మఠంలో శ్రీసుమతీంద్ర తీర్థుల బృందావనాన్ని నిర్మాల్యం చేసి తులసి అర్చనతో పంచామృతాభిషేకం వంటి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం బృందావనాన్ని వెండి కవచాలతో, పట్టు వస్త్రాలతో వివిధ రకాల పూలమాలలు వేసి అందంగా అలంకరించారు. పీఠాధిపతులు శ్రీసుబుధేంద్రతీర్థులు రాఘవేంద్రస్వామి ఆరాధ్య దైవమైన మూల రాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీసుమతీంద్ర తీర్థుల బృందావనాన్ని దర్శించుకొని మంగళ హారతులు ఇచ్చారు. పీఠాధిపతులు సుబుధేంద్రతీర్థులు మాట్లాడుతూ... 300 ఏళ్ల క్రితం జగద్గురు శ్రీమన్ మధ్వాచార్యుల మూల సంస్థాన పీఠానికి చెందిన శ్రీరాఘవేంద్రస్వామి మఠం పరంపరలో వచ్చిన శ్రీసుమతీంద్ర తీర్థుల సేవలు ప్రశంసనీయమని తెలిపారు. సోస్లే మఠం పీఠాధిపతులు శ్రీవిద్యాశ్రీష తీర్థ స్వామీజీ, శ్రీపాదరాజ మఠానికి చెందిన శ్రీసుజయనిధి తీర్థ స్వామీజీ, తంబిహల్లి మఠానికి చెందిన శ్రీవిద్యావల్లభ మాధవ తీర్థ స్వామీజీ పాల్గొన్నారు.


పూజలు చేస్తున్న పీఠాధిపతులు

మహారాజ శ్రీ కర్నూలు 4వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.యస్.నెం. 65/2021

ఈ.సురేష్ కుమార్. ...వాది

-వర్సెస్-

యం.రామాంజనేయులు పోతివారసులు,
యం. రంగమ్మ భర్త యం. రామాంజనేయులు,
ప్రస్తుత నివాసం. బి.సి-4, బి.క్యాంపు, కర్నూలు.
...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

పై నంబరు దావాలో వాది, ప్రతివాది నుండి 10-4-2018 వ తేదిన ప్రతివాది భర్త అయిన యం. రామాంజనేయులు వాదిపేర వ్రాయించి ఇచ్చిన ప్రామిసరీ నోటు మొత్తము వడ్డీ వగైరాలు కలిపి దావా మొత్తము రూ. 1,66,933/-, ఇందుపైన ముందు వడ్డీ, మరియు కోర్టు ఖర్చులు లేటు యం. రామాంజనేయులు ప్రతివాది స్వాధీనములో ఉండే ఆస్థిపైన రాబట్టు కొనుటకు దావా దాఖలు చేసినారు. ఇందులో ప్రతి వాది అయిన నీకు ఆక్షేపణ ఉన్న 16-12-2025 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరుకాని మీ తరపున అద్వకేటు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపు కొనవలయును. లేని యెడల సదరు దావా నీ పరోక్షమున విచారించి తీర్మానింప బడును.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు

వాయిదా : 16-12-2025

యం.వెంకటేశ్వర్లు,
వాది పరం అద్వకేటు, కర్నూలు.

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION): ADONI
I.P.No:- 27/2025

Mangali Rajashekar,
S/o M. Yerriswamy. Hindu, major, age 36 years
D.No.1/3383-1 S.M.T. Colony, Yemmiganur town, Kurnool Dist. ...Petitioner

Vs

(1) Basireddygari Ramesh Reddy, S/o Basireddygari Srinivasa Reddy. Business, near by house D.NO 1/3127, Back side Suseelamma Temple, S.M.T. Street colony, Yemmiganur town , Kurnool district.
(2) Banda Raghavendra, S/o Karrenna, Hindu, major, business, near by house NO. 1/3231, S.M.T. Street colony, Yemmiganur town, Kurnool district.
(3) Kadirikota Ramanna, S/o father name not known, Hindu, major, neay by house No.9/19ward, Yemmiganur town, Kurnool district.
(4) A.Vinod Kumar, S/o A. Rajasekhar, Hindu, major, business, neay house no. 1/2100, Near Nagappa Katta, Weavers Colony, Yemmiganur town, Kurnool District.
(5) Shaik Ahamed, father name not know, Muslim, major, Carpenter, Near by Peddamma kamela, Yemmiganur town, Kurnool District.
(6) B. Jaganath, S/o B. Ramalinga, Hindu, major, Veterinary doctor, Devibetta Village, Yemmiganur Mandal, Kurnool district.
(7) Boya Sreenivasulu S/o Boya Nagaraju, Hindu, major, B.C. Colony, Kambadhal village, P)eddakadubur mandal, Kurnool District,
(8) Alawala Sikhamani, S/o A. Dubbanna, Hindu, major, Near by church, S.C. Colony Alawala Village, Gonegandla Mandal, Kurnool district.
(9) Banda Raghu, S/o B. Karrenna, Hindu, major, D.N? 1/3231, back side of Suseelamma Temple, S.M.T. Colony, yemmiganur town, Kurnool District. ...Respondents

GENERAL NOTICE

Whereas the above named petitioner has filed petition under section 10 of Provincial Insolvency Act against the respondents to declare the petitioner as insol-vent. Hence anybody have any objections with regard to the petition are hereby appear before this court on 01-12-2025 at 10.30 AM and file objections if any, otherwise petition will be decided on merits.

BY ORDER OF THE COURTV.

Mallikarjuna (Arjun)., B.A. LL.B.,
R.Ravi Swamy, B.A.LL.B., (SPL), Advocates, Adoni
Ph:9866040046, 7661946588,